వృత్తి విద్య..ఉపాధికి బాట

- వృత్తి విద్య కోర్సులకు పెరుగుతున్న ఆదరణ
- రామన్నపేట ప్రభుత్వ కళాశాలలో ఆరు ఒకేషనల్ కోర్సులు
- ఏటా 180మంది విద్యార్థులకు శిక్షణ
- కోర్సు పూర్తి చేసి ఉద్యోగాల్లో స్థిరపడుతున్న యువత



రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల

రామన్నపేట : గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల నుంచి వృత్తి విద్య కోర్సులకు ఆదరణ పెరుగుతుంది. పేద యువతీయువకులు సులభంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉపాధి, ఉద్యోగాలు పొందేందుకు వృత్తి విద్య కోర్సులవైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఒకేషనల్ కోర్సులను ప్రవేశపెట్టింది. సాంకేతిక నైపుణ్యం కల్గిన వృత్తిలో శిక్షణ ఇప్పించి శిక్షణ పూర్తి చేసిన తర్వాత ప్రైవేటు కంపెనీల్లో యువతీ , విద్యార్థులకు ఉపాధి మార్గం చూపించడంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. యువకులకు ఉపాధి కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. ఇందులో భాగంగానే రామన్నపేట ప్రభుత్వ కళాశాలల్లో ఒకేషనల్ కోర్సులు నిర్వహిస్తున్నారు. జనరల్ గ్రూపులతోపాటు, ఉపాధి కోర్సులను అందిస్తున్నారు. జిల్లాలో అత్యధిక ఒకేషనల్ గ్రూపులు కలిగిన కళాశాల కూడ ఇదే. కళాశాలలో ఆరు ఒకేషనల్ కోర్సుల్లో ప్రతి ఏటా 180మంది విద్యార్థులు వివిధ కోర్సుల్లో శిక్షణ పొందుతున్నారు.

కళాశాలలో బోధిస్తున్న కోర్సులు ఇవే..

రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపీసీ, ఎంపీసీ, సీఈసీ, హెచ్ఈసీ జనరల్ గ్రూపులను తెలుగు, ఆంగ్లమాధ్యమంలో బోధిస్తున్నారు. జనరల్ గ్రూపులతో పాటు మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (ఎంఎల్‌టీ), కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ(సీ.జీ.టీ), కంప్యూటర్ సైన్స్(సీ.ఎస్), ఎలక్ట్రికల్ టెక్నీషియన్(ఈ.టీ), మెకానికల్ టెక్నీషియన్(ఎం.టీ), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ(ఈ అండ్ సీ.టీ)వంటి ఒకేషనల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఒకేషనల్ కోర్సుల్లో చేరుటకు 10వ తరగతి కనీస విద్యార్హత. ప్రతీకోర్సులో 30సీట్లు ఉంటాయి. ఎస్ఎస్‌సీ మార్కులమెరిట్, రిజర్వేషన్ ప్రకారం ప్రకారం సీట్లు లభిస్తాయి. ఈ కోర్సుల్లో చేరిన విద్యార్థులకు జూన్ నుంచి అక్టోబర్ వరకు థియరీ క్లాసులను నవంబర్ డిసెంబర్ మాసాల్లో ఓటీటీ(ఆన్ ద జాబ్ ట్రైనింగ్)పేరిట ప్రాక్టికల్స్ చేయిస్తారు. వృత్తి విద్య అభ్యసించి ఉత్తీర్ణులైన విద్యార్థులు పలు సంస్థల్లో ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడుతున్నారు.


జాబ్ ట్రైనింగ్‌లో భాగంగా వ్యవసాయ మోటార్లు పరిశీలిస్తున్న విద్యార్థులు


రక్తపరీక్షలు చేస్తున్న ఎంఎల్‌టీ విద్యార్థులు

స్వయం ఉపాధి పొందవచ్చు



తరగతి గదిలో నేర్చుకున్న విషయాలపై క్షేత్రస్థాయిలో శిక్షణ పొందడం వల్ల ఆత్మస్థైర్యం పెరుగుతుంది. భయం తొలగిపోతుంది. అధ్యాపకుల పర్యవేక్షణలో జాబ్ ట్రెనింగ్ జరుగుతుంది. స్వయంగా ల్యాబ్‌లను ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధిని పొందవచ్చు.

– ఎం.అలౌకిక, ఎంఎల్‌టీ

చాలా విషయాలు నేర్చుకుంటున్నాం



పదిహేను రోజులుగా జరుగుతున్న ఆన్ ద జాబ్ ట్రెనింగ్‌లో చాలా విషయాలు నేర్చుకుంటున్నాం. డాటా ఎంట్రీ డిజిటల్ ఫోటోగ్రఫీ వంటి అంశాలను నేర్చుకోవడం జరుగుతుంది. తరగతి పాఠాలకు ప్రాక్టికల్స్ తోడవడం వల్ల సబ్జెక్టుపై మరింత అవగాహన కలుగుతుంది.

– నవీన్‌కుమార్, కంప్యూటర్ సైన్స్

ఆత్మవిశ్వాసం పెరుగుతుంది



ఆన్ ద జాబ్ ట్రెనింగ్ ప్రోగ్రాం పిల్లలకు ఎంతో మేలు చేస్తుంది. పిల్లల్లోని భయం తొలగిపోయి ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఒకేషనల్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధార పడకుండా స్వయం ఉపాధిని కల్పించుకోవడానికి జాబ్ ట్రైనింగ్ బాగా ఉపయోగపడుతుంది.

– బుంగ సంజీవ, ప్రిన్సిపాల్

క్లుప్తంగా

మహంకాళి విశ్వకర్మ సంఘం కమిటీ ఎన్నిక


నూతన కమిటీ సభ్యులు

తుర్కపల్లి: మహంకాళి విశ్వకర్మ సంఘం మండల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా కూరెళ్ల గురువయ్యాచారిని, గౌరవ అధ్యక్షుడిగా తిప్పారం నగేశ్, ఉపాధ్యక్షుడిగా గణిముక్కుల వెంకటాచారి, ప్రధాన కార్యదర్శిగా కూరెళ్ల నరేశ్‌చారి, కోశాధికారిగా కూరెళ్ల బాలకృష్ణ, కార్యదర్శిగా గణిముక్కల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా కూరెళ్ళ కిరిటిచారి, బ్రహ్మాచారిలను ఎన్నాకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లోజు ఆగాచారి, రామచంద్రయ్య, బాలబ్రహ్మం, సురేందర్, గౌరీశంకర్, బాలరాజు, విష్ణు, నారాయణ, బాలచారి, ప్రభాకర్, సందీప్, రాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ, ఆలయ కమిటీ సభ్యులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల గ్రామంలో శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం దేవాలయ నిర్మాణ ధర్మకర్తలు, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, రంగ మధు, నూకల లింగస్వామి, భోగ సత్యనారాయణ, నర్సింహ, ఐలయ్య, అర్చకుడు వంశీకృష్ణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న అర్జున్

మోత్కూరు : వినియోగదారులు తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలని హైకోర్టు అడ్వకేట్ పర్రెపాటి అర్జున్, చెరుకుపల్లి గోపాల్ అన్నారు. ఆదివారం మోత్కూరులో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కల్వల శ్రీనివాస్, మోత్కూరు అధ్యక్షులు జి.పరశురాములు, ప్రధాన కార్యదర్శి మచ్చగిరి, ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి కె.రాజు, సభ్యులు ఇటికాల నరేష్, గుగ్గిల్ల కృష్ణ, మర్రి కమల పాల్గొన్నారు.

కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

చౌటుప్పల్ : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గోశిక వినయ్‌కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. నిరంతరం పేద ప్రజల సేవకే అంకితమైన రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి కేటాయిస్తే పేదల బతుకులు మారుతాయన్నారు. రెండో విడత మంత్రివర్గ విస్తరణలో అవకాశం ఇవ్వాలని కోరారు.

కేంద్ర పథకాలపై అవగాహన

మోటకొండూర్: వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఆదివారం ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాయి, జహీర్, సుగుణ, సీస కవిత, జ్యోతి, ఐలమ్మ, మహాలక్ష్మి పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

భువనగిరిటౌన్ : పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన మ్యాథమెటిక్స్ ఫెస్ట్‌లో ప్రతిభ కనబరిచి విద్యార్థులకు ఆదివారం ఆ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అఖిల, ఉపాధ్యాయులు నాగరాజు, నీలిమ పాల్గొన్నారు.

పాదయాత్రకు స్వాగతం


స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరిటౌన్ : షాద్‌నగర్ శాసన సభ్యుడిగా ఈర్లపాటి శంకర్ గెలిచినందుకు హర్షం వ్యక్తం చేస్తూ షాద్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యాదాద్రి వరకు చేపట్టిన పాదయాత్రగా ఆదివారం భువనగిరికి చేరుకుంది. పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రఘుబాబు గుమ్మడెల్లి రమేష్, శివ స్వాగతం పలికారు.

గడపగడపకూ అయోధ్య శ్రీరాముడి అక్షింతలు


అయోధ్య శ్రీరాముడి అక్షింతల కళశాలతో విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు

రామన్నపేట : గడపగడపకూ అయోధ్య శ్రీరాముడి అక్షింతలు అందజేయనున్నట్లు విశ్వహిందూ పరిషత్ జిల్లా సహాయ కార్యదర్శి గనిగ శేఖర్, ధర్మ పరిరక్షక్ అధ్యక్షుడు నిత్యానంద అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విశ్వహిందూ పరిషత్ కార్యకర్తల సమావేశంలో అయోధ్య నుంచి వచ్చిన మందిర ఫోటోలు, కరపత్రాలు, అక్షింతలను మండలంలోని అన్నిగ్రామాల ప్రతినిధులకు పంపిణీ చేశారు. జనవరి 1 నుంచి 17వ తేదీ వరకు ప్రతి గడపకు అక్షింతలు పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం అక్షింతల కళశాలను పట్టణ ప్రధాన వీధులగుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రఖండ్ నోముల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కొండూరు శంకర్, లక్ష్మాపురం సర్పంచ్ ఉప్పు ప్రకాష్, జంగిలి కోటి, క్రిష్ణమాచారి, వనం హరీష్, ఉప్పు ఈశ్వరయ్య, విష్ణుయాదవ్, జినుకల శ్రీనివాస్, చెరుపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ


అభిషేకం చేస్తున్న అయ్యప్ప మాలధారులు

మోటకొండూర్: మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలోని అయ్యప్ప ఆలయంలో గురుస్వామి దయ్యాల పాండు ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈరమల్ల నాగరాజు తాంత్రి, భాస్కరుణి రఘునాథ రాజు, బచ్చ శ్రీశైలం, సిరబోయిన వెంకట్ మల్లేష్, కొప్పుల శ్రీనివాస్, వంగపల్లి మహేందర్, నందాల మహేష్, కుటుంబ సభ్యులు దయ్యాల పారిజాత, సుక్షిత, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : భువనగిరిలోని 28వ వార్డులో వార్డ్ కౌన్సిలర్ కైరంకొండ వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఉపేందర్, విశ్వరూప అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడం అప్రజాస్వామికం

భూదాన్‌పోచంపల్లి : పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమని ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసిస్తూ ఆదివారం ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో జరిగిన పొగబాంబు ఘటనపై సమగ్ర విచారణ జరపాలని ప్రశ్నిస్తే పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడం సరికాదన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్న బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో నాయకులు ధన్‌రాజ్, దేవతల మహేశ్, సూరిబాబు, మహేశ్, నర్సింహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం


వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

అడ్డగూడూరు : మండల పరిధిలోని మంగమ్మగూడెం గ్రామంలో అభయ ట్రస్ట్ హాస్పిటల్ ఎండీ డాక్టర్ వేణు రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 200 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంరెడ్డి, రమేష్, రాంరెడ్డి అనంతరెడ్డి, మల్లేష్, ముత్తయ్య పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మోత్కూరు : మోత్కూరు జిల్లా పరిషత్ పాఠశాల 1991–92 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, కల్వల ప్రకాష్‌రాయుడు, ఎం.డి.రెహమాన్ అలీ, మన్నె అంజయ్య, కొండల్‌రెడ్డి, పాపిరెడ్డి, రాంరెడ్డి, చందర్‌రావు, మన్నె అంజయ్య, హక్కులు, యాదగిరిలక్ష్మి, పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు అభినయ శ్రీనివాస్, బత్తిని రామకృష్ణ, గూడ గణేష్, ఆవుల వెంకటేశ్వర్లు, గుండగోని రామచంద్రు, గుజ్జ సతీష్, గనగాని నర్సింహ్మా, పైళ్ల నర్సిరెడ్డి, లింగయ్య, పోచం నిర్మల, మమత, కృష్ణ, శేఖర్, రమేష్ పాల్గొన్నారు.

నాయకుడిగా కాదు.. సేవకుడిగా ఉంటా

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య


బొమ్మలరామారం : మాట్లాడుతున్న విప్ బీర్ల ఐలయ్య

బొమ్మలరామారం : నాయకుడిగా కాదు.. ప్రజాసేవకుడిగా ఉంటానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని రంగాపూర్‌లో ఆదివారం జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తన గెలుపు కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తకు వెన్నంటే ఉండి వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. మండలాభివృద్ధికి కృషి చేస్తానన్నారు బీర్ల ఫౌండేషన్ సేవలు మరింత విస్తరిస్తామన్నారు. అంతకు ముందు మండలంలోని చీకటిమామిడి చౌరస్తా నుంచి మండల మండల కేంద్రం వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు నాయక్, మహిళా అధ్యక్షురాలు సునీత, ఎనగండ్ల సుధాకర్, మాజీ జెడ్పీటీసీ రాజేశ్వర్, సింగిల్ విండో మాజీ చైర్మెన్ మోకు మధు సూదన్ రెడ్డి, ఎంపీటీసీలు ఏర్వ హేమంత్ రెడ్డి, శ్రీహరి, మర్రి కృష్ణారెడ్డి,మాందాల రామస్వామి, రామిడి జంగారెడ్డి, బండ వెంకటేష్, రాజు నాయక్, రాంపల్లి మహేష్ గౌడ్, లక్ష్మీనర్సయ్య, గోలిపల్లి కృష్ణారెడ్డి, జూపల్లి శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, గట్టయ్య, మహదేవుని రాజు, బోగ వెంకటేష్, శ్రావణ్ ప్రసాద్ రెడ్డి, గిరి ప్రసాద్, నర్సింహ, నగేష్, మురళి పలువురు నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

యాదగిరిగుట్ట: విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ఎదగాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం మున్సిపాలిటీలోని ఎస్సీ బాలికల వసతి గృహం విద్యార్థినులకు టీడీపీ మండల అధ్యక్షుడు మచ్చ నర్సింహగౌడ్ సమకూర్చిన దుప్పట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, టీడీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ రేగు బాల్‌నర్సయ్య, హాస్టల్ వార్డెన్ సోని, పట్టణ అధ్యక్షులు బందారపు భిక్షపతి, గుండ్లపల్లి భరత్‌గౌడ్, చిత్తర్ల శ్రీనివాస్‌గౌడ్, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట : దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భక్తిశ్రద్ధలతో గోదాదేవి పల్లకీ సేవ


గోదాదేవి పల్లకి సేవలో పాల్గొన్న భక్తులు


సిరిపురంలో నగర సంకీర్తనలో పాల్గొన్న భక్తులు

రామన్నపేట : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాదేవి పల్లకీ సేవను నిర్వహించారు. అనంతరం మోటె నర్సింహ–కల్పన దంపతులు భక్తులకు ప్రసాదంను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లవనం ఉపేందర్, ఎంపీటీసీ వనం హర్షిని, పి.మురళీ, యశ్వంత్, చంద్రగిరి వెంకటేష్, సిందం లింగయ్య, పెండెం భావానారుషి, రాము, జెల్ల నరేష్, దొంత సత్తయ్య, బోడ సుదర్శన్, సురేందర్, కిషోర్, గంజి అశోక్, మధు పాల్గొన్నారు.

సిరిపురంలో నగర సంకీర్తన

ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సిరిపురం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయంలో భక్తులు భజనగీతాలు ఆలాపిస్తూ నగర సంకీర్తన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాపోలు స్వామి, రాపోలు రమేష్, శంకర్ అయ్యప్ప మాలధారులు తదితరులు పాల్గొన్నారు.

'విశ్వకర్మ యోజన'ను సద్వినియోగం చేసుకోవాలి


దరఖాస్తులు స్వీకరిస్తున్న నాయకులు

ఆలేరురూరల్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ సీనియర్ నాయకుడు బందెల సుభాష్ అన్నారు. ఆదివారం ఆలేరు మున్సిపాలిటీ 7వ వార్డులో వీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశ్వకర్మ యోజన పథక ఉచిత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేరపు ఆనంద్, భాను, శ్రీధర్‌చారీ, శరత్, శ్రీకాంత్, సతీష్, మహేష్, శివకృష్ణ, రవీందర్, ఉదయ్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: చేతివృత్తులు, కులవృత్తుల వారికి ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం విశ్వకర్మ యోజన దరఖాస్తులను స్వీకరించారు . ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, ఆకుల సైదులు, షేక్ చాంద్‌పాషా, కనకయ్య, నర్సింహులు, శ్రీహరి, వేణు, భఋూను, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ఆలేరురూరల్ : ఆలేరులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్, సీఐటీయూ నాయకులు మొరిగాడి రమేష్, డీవైఎఫ్ఐ నాయకులు చెన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నోముల బీరయ్యకు నివాళి

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండలం తుక్కాపురం గ్రామానికి చెందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నోముల బీరయ్య ఆదివారం మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, జిల్లాల శేఖర రెడ్డి, జన్నాయికోడె నగేష్, దయ్యాల రాజు, మారుపాక భిక్షం, అనంతరెడ్డి, సిద్దులు పాల్గొన్నారు.

కాల్వలను పూర్తి చేయించాలి

రామన్నపేట : ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాలువలను పూర్తి చేయించి సాగునీరు అందించాలని కోరుతూ స్థానిక టీడీపీ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నర్సింహ, యాతాకుల అంజయ్య, తాళ్లపల్లి సత్తిరెడ్డి, నక్క రాంనరేష్, నీల యాదయ్య, నకిరేకంటి గణేష్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్‌ను బాధితుడికి అందజేత

భువనగిరి రూరల్ : హైదరాబాద్ కి చెందిన సుదర్శన్ ఈ నెల 13 న భువనగిరి రేణుకాఎల్లమ్మ ఆలయాన్ని దర్శించుకుని తిరిగి వెళ్తుండగా అనంతారం చౌరస్తా వద్ద తన పోగొట్టుకున్నాడు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా పోగొట్టుకున్న ఫోన్‌ను గుర్తించి బాధితుడికి అందజేసినట్లు రూరల్ ఎస్ఐ సంతోష్ కుమార్ ఆదివారం స్థానిక విలేకరులకు తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం


ఆత్మకూరు(ఎం) : ఆర్థికసాయం అందజేస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన ఉగ్గె భిక్షపతి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. గ్రామస్తులు, స్నేహితులు సమకూర్చిన రూ. 65వేల నగదుతో పాటు, 125కిలోల బియ్యం, 15కిలోల నూనె రూ. 4వేల విలువ గల నిత్యావసర వస్తువులను ఆదివారం సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత అందజేశారు. ఈ కార్యక్రమంలో దంతూరి సత్తయ్య, నంగునూరి రమేష్, యాస మధుసూదన్‌రెడ్డి, తవిటి రాములు, దొంతరబోయిన భాస్కర్, ఉగ్గె నరేష్, చెరుకు మల్లేశం, శిగ మల్లేశం, యాస గోవర్ధన్‌రెడ్డి, కల్వల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని కాశిగూడెం గ్రామానికి చెందిన సయ్యద్ హుస్సేన్ మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను ఆదివారం జనగాం జెడ్పీ పాఠశాల 1998–99బ్యాచ్ పూర్వ విద్యార్థులు పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.33వేల ఆర్థికసాయం అందజేశారు.

వలిగొండ : మండలంలోని మొగిలిపాకకు చెందిన షేక్ మౌలాబీ ఇటీవల మృతిచెందింది. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ముద్దసాని కిరణ్ రెడ్డి ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జక్కుల శంకరయ్య, జడిగ భిక్షపతి, మొగిలిపాక రమేష్, సత్యరాములు, భిక్షపతి, షేక్ మదార్ పాల్గొన్నారు.


క్రిస్మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబు

సాక్షి నెట్‌వర్క్ : క్రిస్మస్ వేడుకలకు జిల్లాలోని చర్చిలను విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా తీర్చి దిద్ది ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. క్రైస్తవులు తమ ఇంటిపై నక్షత్రం ఆకారంలో ఉన్న విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. మార్కెట్లో క్రిస్మస్ సామగ్రి విక్రయించేందుకు ప్రత్యేకంగా దుకాణాలు వెలిశాయి. బట్టలు, సామగ్రి దుకాణాల్లో కొనుగోలుదారుల సందడి నెలకొంది.


భువనగిరి రూరల్ : వీరవెల్లిలో..


భువనగిరి : ముస్తాబైన తాతానగర్ మన్నాచర్చి


మోటకొండూర్ : సికింద్రనగర్‌లో..


భువనగిరి : విద్యుత్ దీపాలంకరణలో జమ్మాపురం చర్చి